# వంద ఎంబీపీఎస్‌కు ప్రణాళిక

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే:** నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో అంతర్జాల (ఇంటర్నెట్) సేవల్ని అందిస్తున్న తాము తమ వేగాన్ని 100 ఎంబీపీఎస్‌కు పెంచేందుకు కృషి చేస్తున్నామని యాక్ట్ ఫైబర్‌నెట్ ప్రకటించింది. తమ వినియోగదరులు ఎటువంటి అదనపు నగదు చెల్లించే అవసరం లేకుండానే ఈ వేగాన్ని త్వరలో అందుకునేలా ప్రణాళిక రూపొందించామని సంస్థ సీఈఓ బి.బాల తెలిపారు. దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఫైబర్‌నెట్ ద్వారా అంతర్జాల సేవలను అందించేందుకు తాము ఇప్పటికే రూ.వేయి కోట్లకు పైగా పెట్టుబడి పెట్టామని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.